01ATP04F_01ATP04F.qxd 04-02-2023 PM 10:48 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 05 ఫిబ్రవరి 2023 పేజీలు : 04

పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రవీణ్‌ప్రకాష్

విద్యార్థులతో సమాచారం అడిగి తెలుసు కుంటున్న ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్, నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న దృశ్యం

- ఇన్‌ఛార్జ్ డిఈఓ, డీఈ, ఎంఈఓలపై ఆగ్రహం

మడకశిర టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ మడకశిర మున్సి పాలిటీ పరిధిలోని పలు విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. 1వ తరగతి గదిలో ఉపాధ్యాయుని పనితీరును పర్యవేక్షిం చడానికి హెచ్ఎం, ఎంఈఓ, డిప్యూటీ డీఈఓ, తదితరులు ఎంతో మంది ఉన్నా రని ప్రతి చిన్న లోపాన్ని తాను పరిశీలించలేనని పేర్కొన్నారు. .ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న రాయి తీలను పథకాలను విద్యార్థులకు నేరుగా అందేలా చూడాల ని ఆయన పేర్కొన్నారు. విద్యా సంవ త్సరంలో పాఠశాలలు తెరిచే సరికి పిల్లలకు ఏకరూప దుస్తులు, పుస్తకాలు, ఇతర సామాగ్రి అందజే యాలని అదే ప్రభుత్వ లక్ష్యమని ప్రవీణ్‌ప్రకాష్ వివరించారు. ఇందు కోసం తాను ప్రతి స్కూల్ పరిశీలించల ేనని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి లోపాలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారుల నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించుకోక తప్పదని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జిల్లా విద్యాశాఖ అధికారులు మీనాక్షిని హెచ్చరించారు.

శనివారం సత్యసాయి జిల్లా మడకశిర నియోజ కవర్గంలో మడకశిర, గుడిబండ మండలాల్లో పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా మడకశిర పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండు నెలల క్రితం మూడు కిలోమీటర్ల లోపు ఉన్న ప్రాథమిక పాఠవాలలను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంతో 3, 4, 5 తరగతుల విద్యార్థులకు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుల ద్వారా ఇంగ్లీష్, గణితం, సైన్స్ సబ్జెకు ట్లకు బోధన చేయించాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై తరగతులకు బోధన చేసే ఉపాధ్యాయులకు అదనంగా నెలకు 2500 రూపాయలు అదనంగా చెల్లించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి, ఉప విద్యాశాఖ అధికారులు ఈ సర్కులర్లను ఉపాధ్యాయులకు చేరవేయడంలో శ్రద్ధ చూప డం లేదని, ఉపాధ్యాయుల సర్దుబాటు సైతం సక్రమంగా చేయలేదని మండి పడ్డారు. అంతేకాక 3, 4, 5 తరగ తుల విద్యార్థులకు స్కూల్ అసిస్టెంట్లను నియమించి బోధన చేయిం చవలసి ఉండగా అందుకు విరుద్ధంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యా యులతోనూ, టిటిసి కోర్సు పూర్తి చేసి టీచర్ ఉద్యోగం పొందిన వారిని కేవలం 1, 2 తరగతుల వారికే బోధన చేయు విధంగా చర్యలు తీసుకో వాలని ప్రభుత్వం గతంలోనే తెలియజేసినప్పటికీ మడకశిరలో మాత్రం అలా చేయకుండా తద్విరుద్ధంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతో లెక్కలు ఇంగ్లీష్, సైన్స్ సబ్జెక్టులు బోధన చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు నేడు పనులు ఎక్కడ జరుగుతున్నా ఆ పనులను మున్సిపాలిటీ పరిధిలో కానీ, మండల గ్రామ పంచాయితీ పరిధిలోకానీ ఆ గ్రామంలోని వార్డు సెక్రెటరీ పర్యవేక్షణ చేయాలని ఎందుకంటే నాడునేడు పనులను పాఠశాల కమిటీ ద్వారానే చేస్తారు కాబట్టి ఈ పనులు పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా 10వేల మందిని వార్డు సెక్రెటరీలను నియమించడం జరిగిందన్నారు. ఈ శివకుమార్ ముఖ్య కార్యదర్శి సమాచారం అడుగుతూ ఉంటే మధ్యలో ఎస్ఇ నౌషాద్ సమాధానం చెప్పడానికి వచ్చినప్పుడు ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఎవరు పని వారు చేసుకోవాలని నీవు ఉన్నతా ధికారులకు సలహాలు ఇచ్చి పెత్తనం చలాయించాలను కున్నావా అసలు నీ పని నీకు రాదు. ఇతర విషయాల్లో ఎందుకు జోక్యం చేసుకుంటావని ఎడాపెడా వాయించు కున్నాడు. వీరి వెంట కడప ఇంటర్మీడియెట్ బోర్డు రీజనల్ జాయింట్ డైరెక్టర్ రవి, సత్యసాయి జిల్లా ఇంటర్ బోర్డు విద్యాశాఖ అధికారి రామకృష్ణరెడ్డి, ఆర్జెడి ప్రతాప్‌రెడ్డి, సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి తదితర అధికారులు పాల్గొన్నారు.

లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎక్కడైనా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకో వడం జరుగుతుందని, పిసి, పిఎన్‌డిటి యాక్టును కఠినంగా అమలు చేయా లని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా స్థాయి మల్టీమెంబర్ అథారిటీ సమావేశం (డిఎల్ఎంఎంఎ) నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్కాన్ సెంటర్లు, స్కానింగ్ సెంటర్ల యజమానులు, గైనకాలజిస్ట్ డాక్టర్లు ఎవరైనా సరే లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. స్కానింగ్ సెం టర్లు, ల్యాబ్‌లలో అన్ని రకాల వస్తువులు ఉన్నాయా? లేదా? పరిశీలించి అనుమ తలు ఇవ్వాలని, ఎప్పటికప్పుడు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలన ్నారు. డిఎల్ఎంఎంఎ కమిటీ ముందుకు స్కానింగ్, గైనిక్ ఆర్టిఫిషియల్ సంతాన సాఫల్యకేంద్రాల కోసం కొత్తవి మరియు రెన్యువల్ కొరకు 26 దరఖాస్తులు రాగా, వాటిని కమిటీ పరిశీలించి ఆమోదించి ంది. ఈ సమావ ేశంలో హిం దూపురం అడిషనల్ జిల్లా జడ్జి కె.శైలజ, డిఎస్‌పి టి.డి .యశ్వంత్, డిఎంహెచ్ ఓ డా.ఎస్ .వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ తిప్పేంద్రనా యక్, అనంతపురం న్యాయ సలహాదారులు ఆశాలత, ఆర్‌డిటి హెల్త్ డైరెక్టర్ సిర్రప్ప, డెమో బాబా ఫక్రుద్దీన్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రామలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

దేశానికే తలమానికం మన రాష్ట్ర సచివాలయ వ్యవస్థ

- ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి,నియోజకవర్గ పరిశీలకులు నాగభూషణం

గృహ సారథుల శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, సంచార పశు ఆరోగ్యసేవ వాహనాన్ని ప్రారంబిస్తున్న దృశ్యం

తలుపుల, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త

మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే తలమానిక మని ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి,నియోజకవర్గ పరిశీలకులు నాగభూషణం పేర్కొన్నారు.శనివారం మండలకేంద్రం లోని అగ్రికల్చర్ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన గృహ సారథుల ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా నూతనంగా నియమితులైనా గృహ సారథులకు అభినందనలు తెలియచేస్తూ,మన ముఖ్యమంత్రి ఒక వైపు అభివృద్ధి మరొక వైపు సంక్షే మాన్ని రెండు కళ్ళలా పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.గ్రామ,వారు ్డ సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి దాదాపు 4లక్షల మం దికి ఉద్యోగ భృతి కల్పించారన్నారు.మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 33సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక లబ్దిదారునికి నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. జగనన్న చేపట్టిన చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని గృహ సారథులైన మీరు,మీతో పాటు వాలంటీర్లు,సచివాలయ కన్వీనర్లు జెఎ సీ మండల ఇంచార్జ్‌లతో సమన్వయం చేసుకొని ప్రతి కార్యక్ర మాన్ని ప్రజల్లో కి తీసుకెళ్ళాలన్నారు.ఈ నెల 11వ తేదీ నుంచి అందరి సమన్వయంతో ప్రజ లల్లోకి వెళ్ళాలని తెలిపారు. ప్రజలల్లోకి వెళ్ళే ముందు ప్రతి ఒక్కరికి జగనన్న పంపిన కిట్‌ను అందచేస్తామని వాటిలో పొందు పరిచిన అంశాలను ప్రజలకు తెలపాలని సూచించారు.ప్రతి అంశాన్ని గృహ సార థులైన మీరు వారి నమ్మ కాన్ని వమ్ము చేయకుండా మనమంతా ఒక సైనికుల వలే కష్టపడి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు.గత ప్రభు త్వంలో ఎప్పుడూ ప్రజలు కరువు కోరలతో కొట్టుమిట్టాడుతుండేవా రని,కానీ నేడు జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్ర సస్యశ్యామలంగా మారిందని తెలిపా రు.ఎన్నోచ సంవత్స రాల నుంచి ఆగి ఉన్న హంద్రీనీవా కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేసే విదంగా కష్ట పడి నేడు నూతనకాలువ వరకు నీటిని తీసుకొచ్చామని తెలిపారు.చాలా కొద్ది రోజుల్లోనే ఈ నీటిని యన్,పి,కుంట మండలం వరకు తీసుకుపోతామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఎన్నో మేనిపె స్టోలను పెట్టి ఏ ఒక్కటి నెరవేర్చలేద న్నారు. జగన్‌మో హన్‌రెడ్డిని కించ పరచాలన్న ఉద్దేశంతో బురద జల్లే కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రజలు 2019 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే 2024 లో ఇస్తారని మళ్ళీ ముఖ్యమంత్రి జగ న్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వైయస్సార్ పశు ఆరోగ్యసేవ రెండో విడత వాహనాన్ని ప్రారంబి ంచారు. మూగజీవాలకు ఎటువంటి ఆరో గ్య సమస్య వచ్చిన వెంటనే త్వరితగ తిన పశువైద్య శాలకు తరలించేందుకు ఎంతో ఉపహ కరిస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపిపి మహమ్మద్ రఫినాయక్, తలుపుల సర్పంచ్ శ్రీలత, ఉప సర్పంచ్ డి,కె.బాబు, సర్పంచులు షేక్షావలి, మల్లి,మాజీ సర్పంచులు ఫయాజ్ అహమ్మద్,సూర్య నారాయణరెడ్డి, పురుషోత్తంరెడ్డి, కుర్లి శివారెడ్డి, చింతం గోపాల్‌రెడ్డి,ప్రభు, మౌళా, సుదర్శన్‌రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో గృహసారథులదే ప్రధాన పాత్ర

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

రాబోవు 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావడంలో సచి వాలయ వ్యవస్థ, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు ప్రధాన పాత్ర పోషించనున్నట్లు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన సచివా లయ కన్వీనర్లు, గృహసారథుల శిక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ, కన్వీ నర్లు, గృహ సారథులు ఇంటింటికి వెళ్ళి గత తెదెపా ప్రభుత్వం వైఫల్యా లను తెలియబరచడంతో పాటు, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి వారి ఇంటి ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరుస్తున్న వైనాన్ని వివరించాలన్నారు. 2024 ఎన్నికలో అఖండమెజారిటీతో పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి వైకాపా నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాయత్రి, జడ్పిటిసి గంగాదేవి, మేజర్ పంచాయతీ సర్పంచ్ రాధమ్మ, కన్వీనర్ జగన్మో హన్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, వైకాపా నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాలతో ఎఫ్‌పిఓలను అనుసంధానం చేస్తాం

- ఎఫ్‌పిఓల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

మంత్రికి స్వాగతం పలుకుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్, మాట్లాడుతున్న మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో

రైతు ఉత్పత్తి దారుల సంస్థలను (ఎఫ్‌పిఓలు) రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేసి రైతాంగానికి మరింత చేరువయ్యేలా చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్డిటి ప్రత్యేక విద్యార్థుల పాఠశాలలో నిర్వహించిన రాయలసీమ రైతు ఉత్పత్తి దారుల సంస్థల సమ్మేళనానికి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కో ఆపరేటివ్స్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ చిరంజీవి చౌదరి, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ శ్రీధర్‌రెడ్డి, ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, నాటక అకాడమి చైర్‌పర్సన్ హరిత, ఆర్డిసి రీజనల్ చైర్‌పర్సన్ మంజుళ, ఉమ్మడి జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, రమణారెడ్డిలు, జిల్లా వయవసాయ అధికారి చంద్రనాయక్, జిల్లా ఉద్యాన అధికారి రఘునాథరెడ్డి, ఎఫ్‌పిఓల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులు నిర్వహించుకునే ఎఫ్‌పిఓలు బలపడినప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. ఎఫ్‌పిఓలు అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నిరుపయోగంగా ఉన్న మార్కెట్ కమిటీల స్థలాలు, న్లివ వసతులను ఎఫ్‌పిఓలు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. వేర్‌హౌస్‌ల ఏర్పాటు కోసం ఎఫ్‌పిఓలకు సబ్సిడి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వమే తయారు చేసిన మార్కప్ బ్రాండ్ ద్వారా ఎఫ్‌పిఓల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామన్నారు. త్వరలోనే రాష్ట్రంలో ర9ఊ.1250 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాట్లకు నిర్మాణాలు ప్రారంభించనున్నామన్నారు. చిరుధాన్యాల సాగు పెంచడంలో సైతం ఎఫ్‌పిఓలది కీలక పాత్ర అన్నారు. విమానాలలో సైతం మన ఎఫ్‌పిఓలు చిరు ధాన్యాలతో తయారు చేసిన రెడీ టు ఈట్ ఆహార పదార్థాలు అందించే రోజులు రావాలన్నారు.

సూక్ష్మ సేద్యం విషయంలో అనంత జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

పాలకుడు మంచివాడైతే ప్రకృతి కూడా సహకరిస్తుంది :

ఎఫ్‌పిఓల కాన్ఫరెన్స్‌లో మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రశంసపల జల్లు కురిపించారు. పాలకుడు మంచి వాడైతేప్రకృతి కూడా సహకరిస్తుంది. అన్న నానుడి నిజం చేస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఉందన్నారు.

పెరుమాళ్ళ జీవానందరెడ్డి పాదయాత్రకు బ్రహ్మరథం

- జనసందోహమైన పామిడి.. పూలవర్షంతో స్వాగతించిన ప్రజలు - ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే మా అభిమతం

- ఓం నమః శివాయా అని శివుడిని స్మరిస్తూ ముందుకు సాగిన పెరుమాళ్ళ

శివలింగానికి క్షీరాభిషేకం చేస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి.

పెరుమాళ్ళ జీవానందరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న పట్రాపుల్లయ్య, విలేఖరులతో మాట్లాడుతున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి.

పామిడి, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త

అనునిత్యం సేవా కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు, టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ళ జీవానందరెడ్డి శివమాలను ధరించి అనంతపురం నుండి శ్రీశైలం బ్రమరాంభికాదేవి సమేత మల్లిఖార్జునస్వామి సన్నిదానంకు జ్యోతిర్ముడితో చేపట్టిన పాదయా త్ర శనివారం పామిడికి చేరుకుంది. పెరుమాళ్ళ జీవానందరెడ్డి పాదయాత్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు పూలవర్షంతో స్వాగతం పలుకుతూ ఆయనకు హారతులు పట్టడటం శివస్వాముల భజన బృందాలు, వీక్షించటానికి వచ్చిన ప్రజలతో పట్టణం జనసందోహంగా మారిపోయింది. ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే మా అభిమతమంటూ పెరుమాళ్ళ జీవానందరెడ్డి గత ఆరేళ్ళ నుండి శ్రీశైలంకు సాగిస్తున్న పాదయాత్రకు ఏడవసారి శ్రీకారం చుట్టిన ఆయన అలుపెరుగకుండా శివస్వాములతో ఓం నమః శివాయ అని శివుడిని స్మరిస్తూ ముందుకుసాగారు. పెరుమాళ్ళ జీవానందరెడ్డి పాదయాత్ర ద్వార ప్రజలకు మంచి చేకూరుతుందని తెలియజేసిన శ్రీ కైలాసగిరి స్వామీజీ లోక కళ్యాణం కోసమే ఈ మహాధర్మ పాదయాత్రను చేపట్టడం జరుగుతుందన్నారు. పిజేఆర్ ట్రస్టు ప్రత్యేకంగా తెప్పించిన అతిపెద్ద శివలింగంకు శివస్వాములు పూలు చల్లుతూ శివుని నామస్మరణ చేసుకుంటూ వెళ్తుండటం పాదయా త్రలో ప్రత్యేక ఆకర్శనగా నిలిచి పలువురిని అకట్టుకుంది. పామిడిలో పెరుమాళ్ళ జీవానందరెడ్డికి అన్నీతానై వ్యవహరిస్తూ ఆయన ఆత్మగా పిలువబడుతున్న పట్రాపుల్లయ్య ప్రత్యేకంగా చేయించిన గజమాలతో స్వాగతం పలుకటం గమనార్హం. ఎక్కడచూసిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి ప్లెక్సీ లతో నిండిపోగ అభిమానులు, భక్తులు దారిపొడవునా ఆయనకు స్వాగతం పలుకుతూ ఆశీస్సులను పొందారు. ఓం నమః శివాయ అన్నది మహా శివుడిని స్మరించే గొప్ప మంత్రమని సృష్టిలో ముఖ్య దేవుళ్ళైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులల్లో ఒకడైన అత ్యంత శక్తివంతమైన దేవుడు మహాశివుడు అని పెరుమాళ్ళ జీవానందరెడ్డి తెలిపారు. ఈ గొప్ప మంత్రాన్ని జపించటం ద్వార శారీరక, మానశిక సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుందని, ప్రశాంతత, మానశిక సంతోషం కలిగి అద్భుతమైన మార్పులు, ఫలితాలను పొందవచ్చని ఆద్యాత్మిక వేత్తలు సూచించటం జరుగుతుందన్నారు. పెరుమాళ్ళ జీవానందరెడ్డి శ్రీశైలంకు పాదయాత్ర చేయటం సాహసంతో కూడుకున్నదని ఎలాంటి ఆటంకాలు ఎదుర్వకుండా పాదయాత్ర విజయవంతం కావాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు పిజేఆర్ ట్రస్టు సభ్యులు తెలియజేశారు.

సంపాదన శాశ్వితం కాదు.. విలువలతో జీవించటం అవసరం

మానవునిగా జన్మించిన ప్రతిఒక్కరూ సమాజంలో విలువలతో జీవించటం చాలా అవసరమని.. సంపాదన శాశ్వితం కాదని.. జీవితాన్ని సంతోషంగా గడపటం ముఖ్యమంటూ సంపాదించిన దానిలో కొంత దేవునికి, సేవా కార్యక్రమాలకు ఉపయోగించటం ద్వార పుణ్యఫలం సిద్దిస్తుందని తద్వార పరమాత్ముని కృపను పొందవచ్చన్నారు.

జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యం ఎక్కడ..?

రాష్ట్రంలో ఎక్కడచూసినా దాడులు, దౌర్జాన్యాలు, అరాచకాలు అధికమయ్యాయని ప్రశ్నించే గొంతులను నొక్కేస్తూ కేసులను నమోదు చేయిస్తుండటం దుర్మార్గం అని ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికైన పాలకులు ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి దనార్జనే ద్యేయంగా వ్యవహరిస్తున్నారని ఫలితంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని అరాచక పాలనను కొనసాగిస్తూ నియంతలా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యం ఎక్కడుందని పెరుమాళ్ళ జీవానందరెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాకపోవటం ఉన్నటువంటి పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్తున్నాయని ఇదేక్రమంలో జాబ్‌కార్డు ప్రకటించిన ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవటం ద్వార నిరుద్యోగల సంఖ్య పెరిగిపోతూ కొందరు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తుండగా మరికొందరు దొంగలు, దోపిడీదారులుగా తయారవుతున్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తామని ప్రకటించిన ప్రజల ఓట్లను కొల్లగొట్టి గద్దెనెక్కిన జగనో మ్మహన్‌రెడ్డి నాగుగేళ్ళు గడుస్తున్నప్పటికీ ఆదిశగా అడుగులు వేసిన దాఖాలాలు లేవని ద్వజమెత్తారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలు, రైతులకు తీరని అన్యాయం చేస్తోందని ప్రభుత్వమా.. ప్రజాప్రయోజనాలకు ఏదీ భరోసా అంటూ ప్రశ్నల వర్షాన్ని కురిపించారు.

నారాలోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పం నుండి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రను ప్రజలంతా జయప్రదం చేయాలన్నారు. పాలకుల నిర్లక్ష్య విధానాలకు బలవుతున్న ప్రజలకు అండగా నిలబడాలన్న ఉద్దేశ్యంతో నేరుగా వారిని కలుస్తూ వారి సమస్యలపై పోరాటం చేసేందుకు నారా లోకేష్ 400 రోజులు 4000 వేల కిలోమీటర్లు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో యువగళం పేరుతో పాదయాత్రను సాగించనున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం ద్వార అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోండగా యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని వెల్లడించారు.

జగన్‌రెడ్డి పాలన పోవాలి.. చంద్రన్న పాలన రావాలి

జగన్‌రెడ్డి పాలనను అంతమొందించి చంద్రన్న పాలనకు బాటలు వేయాలని పెరుమాళ్ళ జీవానందరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిందని జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలు వట్టి బూటకం అని పాలకుల నిర్లక్ష్య విధానాలకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని భవిష్యత్తు టిడిపిదేనని తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించారని, ఉమ్మడి అనంతపురం జిల్లాకు కియా కంపెనీని తీసుకొచ్చి వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని, రాయలసీమ సస్యశ్యామలం అయ్యిందని ఆయన పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. ప్రజలంతా చంద్రబాబునాయుడు పక్షాన ఉన్నారని రాబోయేది టిడిపి ప్రభుత్వం అని ఆయన తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

తొండపాడు శ్రీ బొలికొండ రంగనాథస్వామి రథోత్సవ ఆహ్వానం

గుత్తి మండలం తొండపాడు గ్రామంలో వెలసిన శ్రీ బొలికొండ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 05-02-2023 న ఆదివారం స్వామివారి రథోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరవుతున్న గౌరవ ఎం.పి. తలారి రంగయ్య గారికి మరియు గౌరవ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి గారికి స్వాగత సుమాంజలులు. భక్తాదులు రథోత్సవానికి విచ్చేసి స్వామి వారి కరుణా కృపా కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

వి.దేవదాసు, ఆలయ కార్యనిర్వహణాధికారి, తొండపాడు.

ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తొండపాడు.

ఇబ్బందులు పెట్టిన పోలీసులను జైలుకు పంపుతాం

- ఉమా మహేశ్వరనాయుడు

మాట్లాడుతున్న టీడీపీనేతలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : రాష్ట్రంలో తమ పార్టీ పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ నిబంధనలను తుంగలో తొక్కి ఇబ్బందులకు గురి చేస్తున్న పోలీసులను తప్పకుండా జైలుకు పంపిస్తామని శనివారం అనంతపు రం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు హెచ్చరించారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో విలేకర్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వరనాయుడు మాట్లాడుతూ.. నిబంధనల పేరుతో అత్యుత్సాహం ప్రవర్తించి పోలీసు అధికారులు నారా లోకేష్ యువగళం కార్యక్రమంలో భాగంగా బంగారు పాళెంలో పోలీసుల ప్రవర్తనను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. నిబంధనల పేరుతో తమ పార్టీ నేతలను, యువగళం వాలెంటీర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న పోలీసులను తప్పకుండా జైలుకు పంపిస్తామని ఉమామహేశ్వరనాయుడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ దొడఘట్ట నారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ అండ్ జిల్లాకార్యదర్శి తలారి సత్యప్ప, కంబదూరు సీనియర్ నాయకుడు రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి బిక్కి గోవిందరాజులు, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి భూమికి సారవంతం

ఉపాధి పనులు తనిఖీ చేస్తున్న పీడి

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 4 ప్రభాత వార్త : మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మానస సరోవరం ద్వారా కూలీలకు ఉపాధి, రైతుల పొలాలకు సారవంత మైన మట్టి, చెరువుల్లో పూడిక తొలిగి ఒకేసారి మూడు రకాలులగా లబ్ది చేకూరుతోందని జిల్లా నీటి యాజ మాన్య సంస్థ పిడి వేణుగోపాలరెడ్డి తెలిపారు. శనివారం డి.హిరేహాళ్ మండలం మడేనహళ్ళి చెరువులో మానస సరోవరం పనులను ఆయన ఏపీడీ జయశంకర్, సూపరిండెంట్ బలరాంతో కలసి తనిఖీ చేశారు. ఉపాధి పథకం కూలీలు అధిక సంఖ్యలో హాజరయ్యారని ఆయన సంతృప్తి వ్యక్తం చేసి కూలీల సంఖ్య మరింత పెంచాలని నిర్దేశించిన మేరకు పనులు పూర్తి అయితే చెరువులు జలకళతో కళకళ లాడుతాయని ఆయన అభిప్రా యం వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ డి.హిరేహాళ్ మండలంలో కల్యం, మడేనహళ్ళి చెరువుల్లో మానస సరోవరంతో ఒక్కొక్క దాంట్లో 10వేల క్యూబిక్ మీటర్ల మేర పూడిక తీయాల్సి ఉందన్నారు. మట్టి తొలగింపుకు రూ.30లక్షల మేర నిధులు మంజూరయ్యాయని జిల్లాలో ఈ నెలాఖరులోగా 20 చెరువుల్లో పూడిక తొలిగింపు పూర్తి చేయాల్సి ఉందని ఇవి పూర్తిచేసి తిరిగి రెండవ విడత మానస సరోవరంతో చెరువుల్లో పూడిక తొలిగింపుకు అనుమతులు, నిధులు కేటాయించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో పిడి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి కూలీలను పెంచి పనులు వేగవంతం చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. కూలీలకు ఉపాధి కల్పించడం, పనులు కేటాయించడం, పనులు పూర్తి చేయడం తదితర విషయాలపై ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ సూపర్‌వైజర్ కలందర్ ఏపీఓ ఓబులప్ప, ఈసి రవి, టిఎలు శ్రీనివాసులు, గురుమూర్తి, సుధాకర్, సిఓ రామాంజనేయులు, ఫ్ఏలు సిద్దేష్‌నాయక్, గంగాధర, వన్నూరుస్వామి, మల్లికార్జున, గుండ, తిప్పేస్వామి, నాగరాజు, పరమేశ్వర, జయానంద, వెంకటేష్ పాల్గొన్నారు.

సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న పీడి

బెంగుళూరుకు వెళ్లి పింఛన్ అందజేసిన వాలెంటీర్

పింఛన్ అందజేస్తున్న వాలెంటీర్

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక 16వ వార్డులో ఉన్న నూరుల్లా అనే పింఛన్ దారుడు అనారోగ్యంతో బెంగుళూరులోని విక్టోరియా ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటు న్నాడు. అయితే 8వ సచివాలయంలో వాలెంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న సర్ఫ్‌రాజ్ అనే వాలెంటీర్ బెంగుళూరు వెళ్లి పింఛన్ అందజేశారు. అతడిని సచివాలయ సిబ్బంది అభినందించారు.

మడకశిర ద్వాదశ జ్యోతిర్లింగానికి పాదయాత్ర

మడకశిర టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: పట్టణంలో ఉండే అన్ని శివాలయాలలో శనివారం మాఘమాస పౌర్ణమి సందర్భంగా ఉదయం 6గంటలకు మడకశిర ద్వాదశ జ్యోతిర్లింగానికి పాదయాత్ర ప్రారంభమవుతుంది. అందులో మొదట శ్రీచంద్రమౌళేశ్వర స్వామి, మల్లేశ్వర స్వామి, వీరభద్ర స్వామి, బసవేశ్వర స్వామి, నాగేరేశ్వరస్వామి,ఇ బోగారామలింగేశ్వరస్వామి, స్వయం భూవనేశ్వర స్వామి, కాశీ విశ్వేశ్వర స్వామి, దత్త బాణాలింగేశ్వర స్వామి, శంకర లింగేశ్వరస్వామి, గుండుమల శివాలయం, బడగళ మల్లేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి శివమాల దారులకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామితోపాటు శివమాల దారులు భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో 13న అప్రెంటిస్ మేళా

లేపాక్షి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : లేపాక్షి సమీపంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాల సమీపంలో వున్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈ నెల 13న అప్రెంటిస్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్, కన్వీనర్ బద్రీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్సి, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు కుల ధృవీకరణ, ఆధార్, పాన్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకం, ఫోటోలతో పాటు అప్రెంటిస్ షిప్ రిజిస్ట్రేషన్ నెంబర్లు తీసుకుని ఐటిఐ కళాశాలకు హాజరు కావాలన్నారు. మిగిలిన వివరాలకు ఐటిఐ కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. అప్రెంటిస్ షిప్ మేళాలో పాల్గొనేవారు ఆన్‌లైన్‌లో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. 13వతేదీ ఉదయం 10 గంటలకు అప్రెంటిస్ మేళా ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను వెంట తీసుకురావాలని ప్రిన్సిపాల్ బద్రీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

కమనీయం శ్రీ లక్ష్మీనరసింహుని కళ్యాణం

-గోవింద నామంతో మార్మోగిన విప్లమలై కొండలు

-స్వామి వారి కళ్యాణంతో పాటు ఉచిత సామూహిక వివాహాలు

శ్రీ స్వామి వారి 17వ మాలాధారణం

కమనీయంగా శ్రీ లక్ష్మీ నరసింహుని కళ్యాణోత్సవ దృశ్యం

రాయదుర్గం, ఫిబ్రవరి 4 ప్రభాత వార్త : నియోజక వర్గంలో ప్రసిద్ధి గాంచిన మల్లాపు రం శ్రీ విప్లమలై లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్స వము శనివారం అత్యంత కమనీ యంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయల కమిటి గౌరవ అధ్యక్షులు శ్రీరామ్మూర్తి స్వామీజి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యంస్వామి వేద పండితులు హరిప్రసా ద్, భరద్వాజ్ ఆధ్వర్యంలో సుప్రభాత సేవ అనిత ఆరాధన మండల దీక్ష హోమం, మాలాధారణ కార్యక్రమాలు నిర్వహించారు. మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గాయించారు. అనంతరం నాగలకట్ట వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికలో శ్రీ లక్ష్మీ సమేత క్ష్మీనరసింహస్వామిని మూల దీక్షా పరులు ఊరేగింపు తో మేళాతాలతో తీసుకుని రాగా.. 11.15 నిమిషాల నుంచి శ్రీ వారి అభివృద్ధి కరాంశాలలో శ్రీ వారి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. శ్రీ వారి కళ్యాణంతోపాటు పేద జంటలకు సామూహిక వివాహాలు కూడా జరిపించారు. ఉచిత వివాహజంటలకు మాంగళ్య తాంబూ లాలు పేరు మీద తిమ్మప్ప సంతతి దండేశ్వర్ రాజుకే సత్యనారాయణ కుటుంబ సభ్యులు వెంకటేసులు అందించారు. బ్రహోత్సవంలో భాగంగా శ్రీ కళారాధన బాలికల నృత రూపక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మునిసిపల్ చైర్మన్ పోరాళ్ళ శిల్ప, కౌన్సిలర్లు హాజరై స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్నారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బిఎన్ తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న కోశాధికారులు ఎస్ఆర్ఎస్ సత్యనారాయణ, జిఎం. నరసింహులు, కార్యదర్శి గురు రాఘవేంద్రప్రసాద్, అకౌంటెంట్ వెంకటేసులు సభ్యులు గుర్నాథ్‌రెడ్డి రామిరెడ్డి, కమలాక్షుడు బాలయ్య, మెచ్యారి వెంకటరెడ్డి, చిన్న తిప్పేస్వామి, నరసింహులు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని వైద్య సిబ్బంది శనివారం క్యాన్సర్ నిర్మూలన దినో త్సవం సందర్భం గా ఆయా గ్రామా లలో సచివాలయ వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగా హన కల్పించారు. క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే మరణాల నుంచి ప్రజలను కాపాడు కోవచ్చని తెలిపారు. ప్రజలు ముందుగా గుర్తించి ఆరోగ్య శ్రీ ద్వారా అత్యవసర సేవలకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్స లు, మందులు వాడితే రోగాలు నయం అవుతాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోగాలను గుర్తించడానికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించుకోవడం ఎంతో అవసరమని మహిళలు ప్రత్యేకించి పరీక్షలు అవసరం అని అందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహించబడునన్నారు. పొగాకు వినియోగం, మ ద్యం, గుట్కాలు వంటి వాటి వల్ల ఎక్కువశాతం క్యాన్సర్ సంబవించే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం మండలంలోని 15 సచివాలయాల్లో ఆయా గ్రామాలలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించినట్లు వారు తెలిపారు.

విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్‌లో తరలిస్తున్న గడ్డికు నిప్పు

-అప్రమత్తతతో ట్రాక్టర్‌కు తప్పిన ముప్పు, బయటపడ్డ డ్రైవర్

విద్యుత్ తీగలు తగిలి కాలిపోతున్న గడ్డివామి దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్‌లో తరలిస్తున్న గడ్డికు నిప్పంటుకోగా అప్రమత్తంగా వ్యవహరించిన కారణంగా ట్రాక్టర్‌కు ముప్పు తప్పగా, డ్రైవర్ సురక్షితంగా బయటపడిన ఘటన ఉరవకొండ పట్టణంలోని పాత స్టేట్ బ్యాంకు రోడ్డు వివేకానంద పాఠశాల సమీపంలో శనివారం మధ్యాన్నం చోటు చేసుకొంది. పట్టణానికి చెందిన వెంకటేశులు అనే వ్యక్తి కణేకల్లు నుండి గడ్డిని కొనగోలు చేసి తన వామిదొడ్డికి తరలిస్తుండగా ప్రధాన రోడ్డులో వస్తున్న సమయంలో ట్రాక్టర్‌లోని గడ్డికు విద్యుత్ తీగలు తాకాయి. దీంతో నిప్పంటుకోవడంతో డ్రైవర్ అప్రమత్తమై ట్రాక్టర్‌లోని గడ్డిని మొత్తం కిందకు పడేయడంతో ట్రాక్టర్‌కు ముప్పు తప్పింది. స్థానికులు అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కాగా ప్రమాదంలో గడ్డి కాలిపోవడంవల్ల 15వేల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధం

-రూ.3 లక్షల ఆస్తినష్టం

ప్రభుత్వం సాయం అందించాలని వేడుకుంటున్న బాధితురాలు మీసాల లక్ష్మీ

కాలిపోయిన పూరిగుడిసె

విడవనకల్లు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : మండలంలోని హవళిగి గ్రామ పంచాయతీలోని మీసాల ఓబులేసు, మీసాల లక్ష్మీలు నివాసం ఉండే పూరిగుడిసె శనివారం విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. దీంతో గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఇంటిలోని గృహోపకరణాలు, టివి, రెండు క్వింటాళ్ల బియ్యం, దుస్తులు, సామాన్లు, నిత్యావసరసరుకులు పూర్తిగా కాలిపోయాయి. దీంతో దాదాపు 3 లక్షల రూపాయల వరకు ఆస్తినష్టం సంభవించినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరూ లేని సమయంలో మంటలు వ్యాపించి గ్యాస్ సిలిండర్ కూడా దానికి తోడు కావడంతో మరింత మంటలు పెరిగి ఆస్తినష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. సమీపంలోని ప్రజలు మంటలు ఆర్పివేసే ప్రయత్నం చేశారు. అలాగే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో హుటావుటిన సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ప్రమాద సంఘటనా స్థలానికి గ్రామ రెవెన్యూ అధికారి రవితేజ, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్‌లు చేరుకుని పరిశీలించి నష్టం వివరాలు బాధిత కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

కమీషనర్‌కు సన్మానం

కమీషనర్‌ను సన్మానిస్తున్న బలరామిరెడ్డి, తదితరులు

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : హిందూపురం మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కోడెల వెంకటేశ్వ రరావును బాలఏ సు బలరా మిరెడ్డి శనివారం కళాశా లలో సన్మానిం చారు. గణత ంత్ర దినోత్సవం రోజున మున్సిపల్ కమీషనర్‌కు అవార్డు రావడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ సన్మానిం చినట్లు బలరామిరెడ్డి తెలిపారు. అదేవిధంగా 2022-22 విద్యాసంవత్సరం లో ఇంటర్‌మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కమీషనర్ వెంకటేశ్వరరావు హాజరయ్యారు.

వైభవంగా శ్రీవారి కళ్యాణం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

స్వామివారికి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని శ్రీపేటా వేంకటరమ ణస్వామి ఆలయం లో శనివారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి కళ్యా ణోత్సవం వైభవంగా జ రిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కళ్యాణోత్సవం కన్నులపండువగా జరిగింది. ఆదివారం స్వామివారి రథోత్సవం అంగరంగవైభవంగా జరగనుంది. కళ్యాణోత్సవంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

తేరు మరమ్మతులకు విరాళం

విరాళం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం, ఫిబ్రవరి 4 ప్రభాత వార్త : పట్టణంలోని శ్రీపేటా వేంకటరమ ణస్వామి బ్రహ్మోత్స వాలను పురస్కరించు కుని తేరు మరమ్మతు లకు రథోత్సవ కమిటీ సభ్యులు శనివారం 20 వేల రూపాయ లను విరాళంగా అంద చేశారు. ఈ కార్యక్ర మంలో ఇఒ నరసింహమూర్తి, రాయల్‌గోపాల్, నరసింహ, పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకానిని కలిసిన ఎంపిపి

మంత్రిని కలిసిన ఎంపిపి పుష్పావతి

విడవనకల్లు, ఫిబ్రవరి 4 ప్రభాత వార్త : ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి నివాసంలో రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని ఎంపిపి కరణం పుష్పావతి శనివారం కలిశారు. మండలంలోని వ్యవసాయ సహకార సంఘాలకు సంబంధించిన సమస్యలు, రైతులకు రావాల్సిన ఇన్సూరెన్స్‌కు సంబంధించిన పెండింగ్ జాబితాను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి వసల్లి హనుమంతు, వైసిపి మండల కన్వీనర్ బసన్న, వైసిపి సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, భరత్‌రెడ్డి, ఉరవకొండ మార్కెట్‌యార్డు డైరెక్టర్ రమేష్, విడపనకల్లు సొసైటీ చైర్మన్ శ్రీరాములు, సర్పంచు మోదుపల్లి రామాంజినేయులు, నాయకులు హంపయ్య, జగదీష్, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మ హ్యూమన్‌రైడ్స్ ఆర్గనైజేషన్ ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వీరాంజినేయులు

మాడిచెక్కల వీరాంజినేయులు

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : ధర్మ హ్యూమన్‌రైడ్స్ ఆర్గనైజేషన్ ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని నెలగొండ గ్రామానికి చెందిన మాడిచెక్కల వీరాంజినేయులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ తనమీద నమ్మకం వుంచి తనను నియమించినందుకు వ్యవస్థాప క అధ్యక్షులు ఆదిశేషుకు ధన్యవాదాలు తెలిపారు. నిరుపేద ప్రజలు, యువత సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సమీక్షా సమావేశం

సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

విడవనకల్లు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డిజి) సాధనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎంపిడిఒ శ్రీనివాసులు తెలిపారు. శనివారం వివిధ శాఖల అధికారులతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పేదరికాన్ని నిర్మూలించడం, ఆహారభద్రత, పోషకత్వాన్ని మెరుగుపర్చడం, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, మహిళా సాధికారత, తాగునీటి వసతి, పారిశుద్ధ్యం, ఉపాధి, ఆర్థిక వృద్ధి, మౌళిక సదుపాయాలు ఇలా ప్రభుత్వం సూచించిన 8 అభివృద్ధి సూచికల్లో నిర్దేశించిన లక్ష్యాలపై చర్చించడం జరిగిందన్నారు. సుస్థిర అభివృద్ధిలో భాగంగా నవరత్నాలు పేదలందరికి ఇళ్లు, ఆధార్ ప్రత్యేకశిబిరాలు, ఇబిసి నేస్తం, జగనన్నతోడు, ఏపి సేవా సర్వీసులు, తదితర అంశాలపై చర్చించారు. 2030 నాటికి సాధించాల్సిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల గురించి ఎంపిడిఒ వివరించారు. విజయవాడ నుండి ముఖ్యమంత్రి సలహాదారులు డాక్టర్ సమీర్‌శర్మ, 7వతేదీ అనంతపురంకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సమీక్షించడానికి వస్తున్నారని వీఇపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ గణాంక అధికారి పర్వతప్ప, వైద్యఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లు, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, మహిళా అభివృద్ధి సూపర్‌వైజర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నారాయణ డయాగ్నోస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితవైద్యపరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : స్థానిక మోదినాబాద్ ఆర్ఎంఎస్ డివిజనల్ కార్యాలయంలో శనివారం నారాయణ డయాగ్నోస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆర్ఎంఎస్ పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి దాదాపు 40 మందికి బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ రామాంజినేయులు, ల్యాబ్ టెక్నీషియన్ నారాయణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ సెబ్ పోలీసుల ఆధ్వర్యంలో భారీగా కర్నాటక మద్యం స్వాధీనం

స్వాధీనం చేసుకున్న కర్నాటక మద్యాన్ని చూపుతున్న దృశ్యం

గోరంట్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : సత్యసాయి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని కోరేవాండ్లపల్లి వద్ద శనివారం పుట్టపర్తి నియోజకవర్గం ఓబులదేవరచెరువు మండలం కొండకమర్ల గ్రామానికి అక్రమంగా తరలిస్తున్న 20 బాక్సుల కర్నాటక మద్యాన్ని సెబ్ సిఐ సుబ్బారెడ్డి తన బృందంతో కలిసి స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐలు ఓంసింహ, నాగరాజులకు రాబడిన సమాచారం మేరకు మద్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని అందులోని దాదాపు లక్ష రూపాయల విలువ చేసే అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగిందని పెనుకొండ సెబ్ సిఐ సుబ్బారెడ్డి తెలిపారు.

అప్పర్ భద్రా ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడం దారుణం

-ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమలో ఆయకట్టు బీడుగా మారుతుంది

-ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి

విలేఖరులతో మాట్లాడుతున్న ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : కర్నాటక రాష్ట్రంలో తుంగభద్ర డ్యామ్ పైభాన నిర్మిస్తున్న భద్రా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టువల్ల రాయలసీమ జిల్లాలు ముఖ్యంగా అనంతపురం జిల్లా నీటివనరులు తీవ్ర ప్రమాదంలో పడుతాయని రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరాలు చెబుతున్నప్పటికీ ఆ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం గుర్తించడం, ఫిబ్రవరి 14న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ప్రాజెక్టు నిర్మాణానికి 5,300 కోట్లు కేటాయించడం దారుణమని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి వాపోయారు. శనివారం ఆయన ఉరవకొండలో స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ నిత్యం కరువు కాటకాలకు గురవుతున్న రాయలసీమ జిల్లాలకువున్న అతిపెద్ద నీటి వనరు తుంగభద్ర డ్యామని ఈ డ్యామ్ నిర్మించిన నాటికి నీటి నిలువ సామర్థ్యం 133 టీఎంసీలుకాగా పూడిక కారణంగా ప్రస్తుతం దాదాపు 100 టీఎంసీల నిల్వ సామర్థ్యం మాత్రమే ఉందన్నారు. 105 కిలోమీటర్ల వరకు కర్నాటకలో ప్రవహించే ఈ డ్యామ్ కాలువల నీటిని కర్నాటకకు కేటాయించిన వాటికంటే అక్రమంగా అదనంగా వాడుకొంటోందన్నారు. తుంగభద్ర హెచ్ఎల్‌సీ కాలువకు కేటాయించిన 32.5 టీఎంసీల నీరు దాని ప్రారంభం నుండి ఏ సంవత్సరం పూర్తిగా వినియోగించుకోలేదన్నారు. తుంగభద్ర డ్యామ్ కింద రాయలసీమలోని అనంతపురం, కర్నూల్, కడప జిల్లాల్లో 5,81,423 ఎకరాల ఆయకట్టు ఉందని అయితే నికరంగా సాగవుతున్నది మాత్రం రమారమి లక్ష ఎకరాలకు మించి ఉండదన్నారు. అప్పర్ భద్రా ప్రాజెక్టు ద్వారా మొదటి దశలో 17.4 టీఎంసీలు, రెండవ దశలో 29.9 టీఎంసీల నీటిని తుంగభద్ర డ్యామ్‌లోకి రాకుండా కర్నాటక తోడేసుకుంటుందన్నారు. ఆ మేరకు దిగువనున్న ఆంధ్రప్రదేశ్ హెచ్ఎల్‌సీ, ఎల్ఎల్‌సీ, పోతిరెడ్డిపాడు, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ కిందవున్న ఆయకట్టు పూర్తిగా నష్టపోతుందన్నారు. తుంగభద్ర నుండి అందుతున్న సాగునీటి వనరుల నుండే అనంతపురం, కర్నూల్ జిల్లాలో అనేక తాగునీటి పథకాలు ఆధారపడి ఉన్నాయన్నారు. అనంతపురం జిల్లాలోని ప్రధాన తాగునీటి పథకాలైన శ్రీరామిరెడ్డి, సత్యసాయి స్కీమ్‌లకు తుంగభద్ర నీరే ఆధారమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అప్పర్ భద్రా నిర్మాణం జరిగితే డ్యామ్‌కు నీటి ప్రవాహం తగ్గిపోతుందని దానివల్ల మన రాష్ట్రానికి రావలసిన సాగునీరు తగ్గి ఆయకట్టు బీడుగా మారడంతోపాటు తాగునీటికి తీవ్ర సమస్యలు ఏర్పడుతాయన్నారు. ప్రభుత్వం కేంద్రంతో చర్చించి అప్పర్ భద్రా నిర్మాణాన్ని నిలిపివేయించాలని, అఖిల పక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి ఒత్తిడి తేవాల్సి ఉందన్నారు.

సీనియర్ టిడిపి నాయకుని కుటుంబాన్ని పరామర్శ

కుటుంబాన్ని పరామర్శ

అమరాపురం, ఫిబ్రవరి 4 ప్రభాత వార్త : మండల పరిధిలో కాచికుంట గ్రామానికి చెందిన సీనియర్ టిడిప

కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేయాలి
- మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డికి వినతి

అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణానది నీటి అంశాల నిర్వహణ కోసం కృష్ణానది యాజమాన్య బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోరవ్ధన్‌రెడ్డిని అభివృద్ధి సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరి బోర్డు కేంద్ర స్థానం విషయమై తెలంగాణ రాష్ట్రం, కృష్ణానది బోర్డు కేంద్ర స్థానం విషయమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే హక్కును విభజన చట్టం కల్పించింది. ఈ నేపథ్యంలో కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం ఏర్పాటు విషయమై తీవ్రమైన చర్చ జరుగుతుంది. ఈ బోర్డు కార్యాలయం కర్నూలు కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య శ్రీశైలం ప్రాజెక్టు అత్యంత కీలకమైంది. అనేక వివాదాలకు కారణమవుతున్న శ్రీశైలం బ్యాక్ వాటర్ తదితర కీలక అంశాల పర్యవేక్షణకు బోర్డు కార్యాలయం కర్నూలు కేంద్రంగా ఉండటం సమంజసం. అలాకాని పక్షంలో రాయలసీమ ప్రజలు ప్రభుత్వాన్ని అపార్థం చేసుకుని నష్టం కలగజేస్తుంది. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం కృష్ణానది బోర్డు యాజమాన్య కార్యాలయం కేంద్ర స్థానం కర్నూలులో ఉండే వివిధ నిర్ణయం తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అభివృద్ధి వికేం ద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ కోరారు. మంత్రిని కలిసిన వారిలో కార్యదర్శి హనుమన్న, ఎల్‌కెపి కార్యదర్శి వెంకట సుబ్బయ్య, రైతు సంఘం నేత సింగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎంపిడిఓ నాగరాజు, పంచాయి తీ కార్యదర్శి మురళీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎస్కేయూలో పదవీ విరమణ కార్యక్రమం

ఎస్కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం భువజన విజయ ఆడిటోరియంలో టీచింగ్ స్టాఫ్ ఆచార్య కె.వేణుగోపాలరావు పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ ఉపకులపతి ఆచార్య ఎం.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వేణుగపాల్ ఎస్కేయూ నుంచి పిహెచ్‌డిని 1989 లో పొందారు. ఇతను ఎస్కేయూలో ఇని స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లెక్చరర్ గా 1989లో చేరడం జరిగింది. ఆ తర్వాత 1989లో రీడర్‌గాను, 2006 నుంచి ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. ఇతను విభాగాధి పతిగాను, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గాను, డీన్ సిడిసి, డీన్ యుజిసి, డిఓఎ డైరెక్టర్‌ను తన వంతు కృషిని యూనివర్సిటీకి అందించాలని తెలిపారు. అంతేకాకుండా పలువురు బోధన, బోధనేతర సిబ్బంది మాట్లాడుతూ .. ఆచా ర్య వేణుగోపాల్ చాలా స్నేహశీలి అని మృదుస్వభావి అని యూని వర్సిటీకి 34 సంవత్సరాలు అంకిత భావంతో పలు రకాల పదవుల ద్వారా తనవంతు కృషిని యూనివర్సిటీ అభివృద్ధికి దోహదపడ్డారని తెలిపారు. ఈయన ఎన్ఎ ఎసి కమిటీ మెంబర్‌గా కూడా పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయూ రెక్టార్ ఆచార్య మల్లికార్జునరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య లక్ష్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బ ంది రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారని పిఆర్ఓ డాక్టర్ కె.రామగో పాల్ తెలిపారు.

మాట్లాడుతున్న ఉపకులపతి రామకృష్ణారెడ్డి

కె.వేణుగోపాలరావు దంపతులను సన్మానిస్తున్న ఉపకులపతి

రాష్ట్రంలో మొదటి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ
- ఎస్కేయూ ఆది ఫౌండేషన్ కేంద్రంలో ప్రారంభం - ఇంటర్న్‌షిప్‌కు హాజరైన వివిధ కళాశాల విద్యార్థులు

ఎస్కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో మొదటి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ ఎస్కేయూ ఆది ఫౌండేషన్ కేంద్రంలో ప్రారంభమైంది. జిల్లాలోని వివిధ కళాశాల నుంచి విద్యార్థులు ఇంటర్న్షిప్ కోసం హాజరయ్యారు. ఎస్కేయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ బాలసుబ్రహ్మణ్యం విద్యార్థులతో సమావేశం నిర్వహించి, సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ గురించి విద్యార్థులకు వివరిం చారు. ఈ పరిశ్రమలో వివిధ రకాల ప్యూర్ ఆయిల్ తయారీ గురించి విద్యార్థులకు వివరించారు. వేరుశనగతో పాటు పామాయిల్, ఆవాలు, నువ్వులు నూనె తయారీ గురించి వివరించారు. ఇటువంటి ఆయిల్స్ వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమను గురించి వివరిస్తున్న ప్రొ.బాలసుబ్రహ్మణ్యం

స్థలం విషయంలో.. మర్రిచెట్టు తొలగించాలని చూస్తున్న విషయంలో .తగిన చర్యలు తీసుకోండి
- అటవీ శాఖ అధికారిని కోరిన విశ్వహిందూపరిషత్ నాయకులు, లక్ష్మినగర్‌కాలనీ వాసులు

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

టిఫకృద్దీన్ సన్నాఫ్ టి.నబిరసూల్ డి.నెం.6/1/832 లక్ష్మినగర్ నివాసి ఇంటి ముందు ఉన్నటువంటి 30 సంవత్సరాల మర్రిచెట్టును తొలగించాలని ప్రయత్నం చేస్తున్నాడని, ఈచెట్టును తొలగించడానికి మున్సిపాలిటీ నుంచి కానీ అటవీ శాఖ అధికారుల నుంచి కాని ఎటువంటి అనుమతి తీసుకోలేదు. అనుమతి లేకున్నా ఈమహా వృఓఆన్ని తొలగించాలని చూస్తున్నాడు. అంతేకాకుండా ఆ వృక్షాన్ని దైవంతో సమానంగా కాలనీ వాసులు మతాలకు అతీతంగా చాలా మంది పూజలు చేస్తున్నారు. వారి మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉంది, ఘర్షణ జరిగే అవకాశం కూడా ఉందన్నారు. అంతేకాకుండా ఇతని ఇల్లుకూడా మున్సిపాలిటీ వారి స్థలం ఆక్రమించి నిర్మించినట్లు అనుమా నాలు ఉన్నాయి. ఇక్కడ ఉన్నటువంటి కాలనీ వాసులు విశ్వహిందూ పరిషత్ దృష్టికి తీసుకువచ్చారు. విశ్వహిందూపరిషత్ వారు కూడా పరిశీలించారు. ఇంతకు ముందు 100కు ఫిర్యాదు కూడా ఇక్కడి కాలనీ వాసులైన సి.చాంద్ బాషా, దాదాపు 20 మంది కాలనీ వాసులు ఫిర్యాదు చేశార న్నారు. అయినా ఎటు వంటి చర్యలు తీసుకోలేదన్నారు. మీరు చర్యలు తీసుకోకపోతే ఘర్షణలు జరిగే అవకాశం ఉందని సూచించారు. దీనికి మీరే బాధ్యత వహిం చవలసి వస్తుందని, కనుక ఈ సంఘటనపై విచారణ చేసి టి.ఫకృద్దీన్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకుని ఈ మహా వృక్షాన్ని సంరక్షించాలని కోరుతున్నామన్నారు.

అటవీ శాఖ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కర్ణాటకకు తరలిస్తున్న 20 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

అక్రమంగా సేకరించి కర్ణాటకకు తరలిస్తున్న 20 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం పట్టికుని బొలోరే వెహికల్ నెంబర్ కెఎ 17-ఎఎ4283 డ్రైవర్‌ను పట్టుకుని ఉరవకొండ మండల పోలీసులకు అనంతపురం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అప్పగించారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌చార్జ్ ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం వి అండ్ ఈ డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో సిఐ వి.వెంకటరమణ, ఎఫ్ఆర్ఓ యామిని సరస్వతి, రమేష్‌బాబు, సిఎస్‌డిటి ఉరవకొండ మండలంలకు రాబడిన పక్కా సమాచారంతో శనివారం అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం నిబంగళ్లు గ్రామ ఆదెప్ప స్వామి గుడి వద్ద దాడులు నిర్వహించి పై తెలిపిన వాహనమును , 20 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాను సీజ్ చేయడం జరిగింది. ఎంఎం అజిత్ (20) సన్/ఆఫ్ బసవ రాజస్వామి, జగలూరు, కర్ణాటక రాష్ట్రం ను డ్రైవర్ గా జె.బసవరాజు సన్/ఆఫ్ పూజారి లింగయ్యస్వామి, మెయిన్ రోడ్డు, కణేక ల్లును బియ్యం యజమానిగా, డ్రవర్ తల్లి అయిన అంజలి వై/ఆఫ్ బసవరా జును వాహన యజమానిగా గుర్తించడమైంది. ప్రజా పంపిణీ బియ్యాను బంగారుపేట, కర్ణాటక రాష్ట్రంలోని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించాలనే ఉద్దేశ్యంతో అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. ఇసి చట్టం 1955లోని 6(ఎ) ప్రకారం తదుపరి అవసరమైన చర్యలు తీసు కోవడం కోసం, పైన పేర్కొన్న ముగ్గురు (3) నింధితులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

పట్టుకున్న ప్రజా పంపిణీ బియ్యంను చూపుతున్న పోలీసులు

జిల్లాలో జరిగే రథోత్సవాలు, తిరునాళ్ల నేపథ్యంలోపటిష్ట బంధోబస్తు చేపట్టండి
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గట్టిచర్యలు తీసుకోండి - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

జిల్లాలో ఆదివారం జరగనున్న రథోత్సవాలు, తిరునాళ్ల నేపథ్యంలో పటిష్ట బంధోబస్తు చేపట్టాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మాఘమాసం మూడవ ఆదివారం కావడంతో చిన్న పప్పూరు అశ్వర్థ, తడకలేరు అశ్వర్థ నారాయణ స్వామి, తిరునాళ్లతోపాటు కోటంక సుబ్రహ్మణ్య స్వామి, బుక్కరాయ సముద్రం కొండమీద వెంకట రమణ స్వామి, తొండపాడు బొలికొండ రంగనాథస్వామి, వెలిగొండ భగళాంబిక అమ్మవారి రథోత్సవాలు జరుగుతు న్నాయి. జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా తరలి వచ్చే అవకాశముందని, భక్తులు తాకిడికి అనుగుణంగానే చర్యలు తీసు కోవాలన్నారు. బ్యారి కెటతో కలిగిన క్యూలైన్లు నిర్వహించడం, తోపు లాటలు లేకుండా సాఫీగా దర్శన భాగ్యం కలిగేలా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. నదీ స్నానాల సందర్భంగా ప్రజలు ప్రమాదాల భారిన పడకుండా జాగ్రత్తలు చేపట్టా లన్నారు. దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలలో భాగంగాక్రైం బృందాలచే గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు.

జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

దేశ సమైక్యత కోసమే జోడో యాత్ర - భారత జోడో యాత్ర విజయవంతం

రాప్తాడు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

సెక్యులర్ భారతదేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ కుట్రలు చేస్తున్నారని దేశ సమగ్రత సమైక్యత పరిరక్షణ కోసం భారత్ జోడో యాత్రను రాహుల్ గాంధీ చేపట్టారని నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే శంకర్ తెలిపారు. భారత్‌జోడో యాత్ర విజయవంతమైన సందర్భంగా మండల కేంద్రంలోని మండల కన్వీనర్ ఆవిడాల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో హద్‌సే హద్ జూడో అభియాన్‌భారత్ జోడో యాత్ర విజయవంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, కె.శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే సుధాకర్, ముఖ్య అతిథులుగా పాల్గొని చేయిచేసి కలుపుదాం రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం పోస్టర్లను విడుదల చేశారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. హద్ సే హద్ జూడో అభి యాన్ ఈ కార్యక్రమాన్ని జనవరి 26 నుంచి మార్చి 26 వరకు నిర్వహి స్తారని తెలిపారు. అదే విధంగా లౌకిక భారతదేశంలో బిజెపి పార్టీ కుట్ర పూరితంగా మత విద్వేశాలు రెచ్చగొడుతూ భిన్నత్వం చేయడానికి రాహుల్ గాంధీ జోడో యాత్రను సమైక్య భారతదేశం కోసం దేశాన్ని కాపాడాలని ఉద్దేశ్యంతోనే ప్రారంభించారని తెలిపారు. భారత్ జోడో యాత్ర ఆలోచన పరస్పర ప్రతిఘటన శక్తులతో సమన్వయంచేసుకోవడం, భారతదేశంలోని పాలక వ్యవస్థకు మిశ్రమ, సమ ర్థవంతమైన వ్యతిరేకతను అందించడానికి విభిన్న వారిని ఏకం చేయడానికి కాంగ్రెస్ పార్టీ 20 రాష్ట్రాలకు చెందిన సుమారు 150 మంద ప్రజా ఉద్య మాల ప్రముఖ ప్రతినిధుల ఆమోదం పొందడంలో విజయం సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కన్వీనర్ వెంకటేశులు, గోవిందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

పోస్టర్లను విడుదల చేస్తున్న కాంగ్రెస్ ఫార్టీ నాయకులు

అర్బన్ పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన సత్యసాయి జిల్లా ఎస్పీ

కదిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

కదిరి పట్టణ పరిధిలోని నూతనంగా ఎంతో అధునాతనంగా నిర్మించిన అర్బన్ పోలీస్‌స్టేషన్‌ను శనివారం సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్‌తోపాటు అడిషనల్ఎస్పీ రామకృష్ణ ప్రసాద్, కదిరి డిఎస్పీ భవ్య కిషోర్‌లో పరిశీలించారు. ఎంతో ఆధునీకరణ ఒరవడిలో నిర్మించిన ఈ అర్బన్ పోలీస్‌స్టేషన్‌ను రాష్ట్ర డిజిపి చేతులు మీదుగా ప్రారంభించాలన్న ఉద్దేశ్యంతో ఈ ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించడం జరిగింది. ఈయన వెంట అర్బన్ సిఐ తమ్మిశెట్టి మధు, అప్‌గ్రేడ్ సిఐ సూర్యనారాయణ, ఎస్ఐ ఇషాక్, ఇస్మాయిల్ తదితరులు ఉన ఆనరు.

నూతన అర్బన్ పోలీస్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ

డాక్టరేట్ అందుకున్న మాల్యవంతం నారాయణస్వామి

నార్పల రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని బి.పప్పూరు గ్రామానికి చెందిన హార్మోనిస్టు కళాకారుడు మాల్యవంతం నారాయణస్వామి డాక్టరేట్ అందుకున్నారు. ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా వారు సంయుక్తంగా ఆయనకు డాక్టరేట్ అందచేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వతి భవన్‌లో తెలంగాణ ఫిలిం చాంబర్ సభ్యులు రామకృష్ణగౌడ్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఫౌండర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రదానం జరిగింది. మాల్యవంతం నారాయణస్వామి ఆరు దశాబ్దాల నుండి కళాకారునిగా, జ్యోతిష్య పండితులుగా సమాజానికి సేవలు అందిం చారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ 78 ఏళ్ల వయసులో తనకు డాక్టరేట్ రావడం ఆనందంగా వుందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. ఆయనకు డాక్టరేట్ రావడం పట్ల బంధువులు, శ్రేయోభిలాషులు ప్రత్యేకంగా అభినం దనలు తెలిపారు.

మాల్య వంతం నారాయ ణస్వామి

సమాజాభివృద్ధికి పాటుపడాలి

పామిడి, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఒక గొప్ప విజన్‌తో అడుగుపెట్టి బాధ్యగ కలిగిన పౌరులుగా ఎదుగుతూ సమాజా భివృద్ధికి పాటుపడు తూనే దేశాభి వృద్ధిలో బాగస్వాములు కావాల్సి న అవసరం ఎంతైనా వుం దని నగరప ంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, టిడిపి పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ పేర్కొన్నారు. ఎంఆర్‌పిఎస్ (దాసరి సువర్ణరాజు వర్గం) రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు రూపొందించిన 2023 క్యాలెండర్లను శనివారం వారు ఆవిష్కరి ంచారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా సాకే ఓబులేసు ప్రజాభ్యున్నతికి పాటుపడుతూ తన సామాజిక వర్గానికి ఎనలేని కృషి చేస్తున్నారని ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్ర మంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, మాజీ కౌన్సిలర్ మహబూబ్‌బాషా, టిడిపి నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు, సుంకప్ప, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం

పుట్లూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ లో శనివారం పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ఎంపిడిఓ యోగానందరెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రతి రోజు తప్పనిసరిగా ఉదయం 10గంటలలోపు సచివాలయానికి హాజరై బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. అలాగే మధ్యాహ్నం మూడు గంటలకు ఒకసారి, ఐదు గంటల తరువాత ఒకసారి బయోమెట్రిక్ హాజరు వేయాలన్నారు. ఈ విధంగా రోజుకు మూడు మార్లు తప్పనిసరిగా అందరూ సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వేయాలని, సచివాలయం సిబ్బంది అందరూ యూనిఫామ్, ఐడికార్డులు, బ్యాడ్జీలు తప్పనిసరిగా ధరిం చాలన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఈ నెల 9లోపు మిషన్ అంత్యోదయకు సంబంధించి సర్వే ఫారాలు సిద్ధం చేసుకుని 9వతేదీన ప్రధానమంత్రి యాప్ తెరిచినప్పుడు అందులో నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించిన గ్రామస్థాయిలో 182 పారామీటర్లు, 91 సెక్టార్లకు సంబంధించి 216 ప్రశ్నావళిని అన్ని శాఖల నుండి సమాచారం సేకరించుకుని సిద్ధంగా వుండాలని ఆయన తెలియచేశారు.

అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ

ఓపిఎస్ అమలు వల్ల ప్రభుత్వాలపై భారం పడదు - ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

పాత పింఛన్ పథకం (ఓపిఎస్) అమలు వల్ల ప్రభుత్వాలపై ఎటువంటి అదనపు భారం పడదని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓపిఎస్ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లుతుందని హర్యానా ముఖ్య మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పు బట్టారు. ఇప్పటికే ఓపిఎస్ అమలుపై కాగ్ ఇచ్చిన నివేదికలో ఓపిఎస్ అమలు వల్ల ప్రభుత్వంపై అదనంగా ఎటువంటి ఆర్థిక భారం పడదని చెప్పారు. ఓపిఎస్‌తో పోలిస్తే సిపిఎస్ వల్లే ఆర్థిక భారం ఉంటుందని కాగ్ నివేదికలో స్పష్టంగా ఉందన్నారు. ఇటీవల రూపొందించిన కేంద్ర ఆర్థిక బడ్జెట్‌లో ఉద్యోగుల పింఛన్లను కేవలం నాలుగు శాతం నిధులు మాత్రమే ఖర్చు అవుతున్నట్లు స్వయానా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఇచ్చిన నివేదికలో ఉన్న విషయాన్ని మర్చిపోరాదన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాలు పాత పింఛన్ పథకాన్ని నివేదికలో ఉన్న విషయాన్ని మర్చిపోరాదన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాలు పాత పింఛన్ పథకాన్ని తిరిగి అమలు చేస్తున్నాయని, బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ఓపిఎస్‌ను పునరుద్ధరిస్తే ఉద్యోగుల సమస్య పరి షా్కరం అవుతుందన్నారు. భవిష్యత్తులో ఉండబోయేది సిపిఎస్ ఉద్యోగులు మాత్రమే కనుగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఒకే పింఛన్‌ను పథకం అదీ పాత పింఛన్‌ను పథకం అమలయ్యేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

పోస్టర్లను ఆవిష్కరించిన నగర మేయర్ మహ్మద్ వసీం సలీం

అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

సాఖిబ్ ఇక్బాల్ షామి తెహరిక్ పైజానే అహ్లే బైత్ తహ ఫూజ్ అఖాయిదే అహ్లే సున్నత్‌కాన్ఫరెన్స్ ఈ నెల 10న జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్న నేపథ్యంలో పోస్టర్లను నగర మేయర్ మహ్మద్ వసీం సలీం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింల కాన్ఫరెన్స్ కార్యక్రమం విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సభలు సమావేశాలలో అల్లాహ్ యొక్క కృప కటాక్షాలు పెద్ద ఎత్తున ఉంటాయని ఆయన తెలిపారు షాఖిబ్ ఇక్బాల్ షామి ప్రపం ప్రఖ్యాతి గాంచిన వక్త నేతృత్వంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఎంతో ప్రాముఖ్యత సంతరిం చుకుంటుంది. అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇసాక్, రహంతుల్లా కో ఆప్షన్ నెంబర్ శంషుద్దీన్ నాయ కులు, సుఖేష్ షేక్ష మత పెద్దలు గౌస్ పీర్ నూర్ భాయ్, షడ్డీర్ సయ్యద్, హుస్సేన్ పీరా, షేక్షావలి, అప్లాం పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని కలిసిన రాయలసీమ విమోచన సమితి నాయకులు

అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని కలిసిన రాయలసీమ విమోచన సమితి నాయకులు అనంతపురంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుని కర్నూలులో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రాయలసీమ రైతులంతా ఎక్కువ డ్రిప్ పనులపై ఆధారపడతారని, కనుక వెంటనే అందరికీ 100 శాతం సబ్సిడిపై ఇవ్వాలన్నారు. కృష్ణా నదిపై సంగమేశ్వరం వద్ద నిర్మిస్తున్న తీగల వంతెన బదులు బ్యారేజీ కం బ్రిడ్జి నిర్మించాలన్నారు. మంత్రి స్పందిస్తూ అర్హులందరికీ డ్రిప్ ఇస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విమోచన సమితి అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి, మురళీకృష్ణ, భార్గవ, నవీన్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రితో మాట్లాడుతున్న రాయలసీమ విమోచన సమితి నాయకులు

ఆర్ఎంపి వైద్యం వికటించి బాలుడు మృతి

పెద్దపప్పూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని అమ్మలదిన్నె గ్రామంలో ఆర్ఎంపి వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన నరేంద్రబాబు కుమారుడైన నిశాంత్ (4)కు దగ్గు జలుబు వుండడంతో స్థానిక ఆర్ఎంపి వద్దకు చికిత్స కోసం వెళ్లాడు. అయితే సూది మందు వైద్యం వికటించడంతో బాలుడు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. హుటావుటిన తాడిపత్రి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. దీనిపై ఎస్ఐ ఖాజాహుసేన్‌ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

మృతి చెందిన చిన్నారి

శ్రీరంగనాథస్వామికి విశేషపూజలు

తాడిపత్రిరూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. మాఘమాసాన్ని పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలి వచ్చి శ్రీదేవి, భూదేవి సమేతు డైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువు రు భక్తులు జలపాతాల్లో స్నానా లు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధల తో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బం

04ATP04_04ATP04.qxd 04-02-2023 PM 10:47 Page 1

అంగన్‌వాడీల్లో చిరుధాన్యాల ఆహారం అందిస్తాం

- స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ - రైతుల కోసం ప్రభుత్వ పథకాలన్నీ అనుసంధానం చేస్తాం : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి - అనంత ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా అభివృద్ధి కావాలి : ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

అనంతపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా పిల్లలు, గర్భిణీలకు చిరుధాన్యాతో తయారు చేసిన ఆహారాన్ని అంగన్‌వాడీల ద్వారా అందించే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను అని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ వెల్లడించారు. శనివారం స్థానిక ఆర్‌డిటి ఎకాలజీ సెంటర్‌లో రాయలసీమ వ్యవసాయ ఉత్పత్తిదారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎఫ్‌పిఓలు బలంగా ఉన్నా యి. మరింత అభివృద్ధి చెందాలి అన్నారు. ముఖ్యంగా మహిళలు నిర్వహించే ఎఫ్‌పిఓలు పనితీరు బాగుంది అన్నారు.

అనంత ఫుడ్‌ప్రాసెసింగ్ హబ్‌గా అభివృద్ధి కావాలి : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి : జిల్లాలో రైతుల తలరాతలు మార్చే ఉల్లి, టమోటా, మిరప పంటలకు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి. అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ లాగా ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా తయారు చేయాలి. రైతులందరూ ఐకమత్యంగా ఉంటే వ్యవసాయ ఉత్పత్తులను ఎక్కువ ధరకు అమ్ముకోగలరు, తక్కువ ధరకు కొనుగోలు చేయగలరు. రైతులకు ఏకం చేసే ఎఫ్ఇఓలు అభివద్ధి చెందితే రైతు లాభపడతాడు.

పథకాలను అనుసంధానం చేస్తాం : జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి : వ్యవసాయపరంగా అనంతలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. మైక్రో ఇరిగేషన్ ఎక్కువగా ఉన్న జిల్లా ఇది. ఎఫ్‌పిఓల అభజవృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. మహిళలు నడిపించే ఎఫ్‌పిఓలకు ఎక్కువ సహకారం అందిస్తున్నాం. ఇతర రాష్ట్రాల్లో ఎఫ్‌పిఓలలాగా వందల కోట్ల టర్నోవర్ చేయగలిగే స్థాయికి జిల్లా ఎఫ్‌పిఓలు ఎదగాలి. అన్ని రకాల ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసి ఎఫ్‌పిఓల అభివృద్ధికి సహకారం అందిస్తాం.

ఎఫ్‌పిఓల అభివృద్ధికి విధాన పరమైన సహకారం కావాలి : ఏఎఫ్‌సి ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి : ఆర్థిక సహాయం కంటే విధానమైన సహకారంతో ఎఫ్‌పిఓలను ఎంతో అబి. వృద్ధి చేయవచ్చు. ఎఫ్‌పిఓలకు విత్తన ఉత్పత్తి, కస్టం హైరింగ్ సెంటర్ల నిర్వ హణ బాధ్యతలు అందించగలిగితే బాగుంటుంది. ఇప్పటికే ఏర్పాటు చేసిన మౌలిక వసతులను ఎఫ్‌పిఓలకు

మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

అందించాలి. శిశు సంక్షేమ శాఖలో పిల్లలకు అందించే ఆహారం, మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీ లేకుండా ఎఫ్‌పిఓలు అందించగలవు. ఎఫ్‌పిఓల ఉత్పత్తులను అంతర్జాతీయ సంస్థలకు అమ్ము కోగలిగే అవకాశం కల్పించాలి. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించే ందుకు పంటలు నేరుగా అధిక ధరలు అమ్మడం, వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి అమ్మడంలో ఎఫ్‌పిఓలు సహాయ పడతాయి. ఆర్‌పికెలలో లేని మౌలిక వసతులు ఎఫ్‌పిఓల దగ్గర ఉన్నాయి. కేవలం ఒక విధానప రమైన ఆలోచన ద్వారా ఎఫ్‌పిఓల అబివృద్ధి తోపాటూ రైతాంగానికి కూడా లాభం చేకూరుతుంది. బుందేల్‌ఖండ్ ప్యాకేజీ తరహాలో రాయలసీమకు కూడా ప్యాకేజీ ఇవ్వాలి. సమ్మిళిత రాయలసీమ అభివృద్ధి కోసం ప్రత్యేక కమి టీ నియమించాలి. విభజన చట్టం ప్రకారం సెక్షన్ 94-ఏ ప్రకారం రాయలసీమ అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందించాలి.

మార్కెటింగ్ అవకాశాలు అందిపుచ్చుకోవాలి : ప్రిన్సిపాల్ సెక్రెటరీ చిరంజీవిచౌదరి : ఎఫ్‌పిఓలు అందించే నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసేందుకు ఎన్నో సంస్థలు సిద్ధంగా ఉన్నాయి. అయితే డిమాండ్‌కు తగ్గట్టు వ్యవసాయ ఉత్పత్తులు సప్లై చేసే స్థాయికి ఎఫ్‌పిఓలు ఎదగాలి.

పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు

పేద విద్యార్థులు ఉన్నత చదువుకు సీఎం జగన్ పెద్దపీట - మీ పిల్లలను బాగా చదివించండి మహిళాలను కోరిన ఎమ్మెల్యే అనంత - ఇద్దరు వితంతువులకు ఫించన్ మంజూరు పత్రాలు అందించిన ఎమ్మెల్యే - నగరానికి దీటుగా కాలనీలు అభివృద్ధి గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సంక్షేమ పథకాల లబ్ది పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత

అంగన్‌వాడిలోని పిల్లలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం రూరల్, పిబ్రవరి 04 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రతి గడపకు పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేయడం జరుగుతుందని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెం కట రామిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యవ ంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచా యితీలోని వికలాంగుల కాలనీ,అజయ్‌గోస్ కాలనీ,మదర్‌తెరిసా కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, మండల, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి మీకు వచ్చే సంక్షేమ పథకాలు ఎవరు ఇస్తున్నారన్ని ప్రజలను అడగంతో సిఎం జగన్‌మో హన్‌రెడ్డి అందిస్తున్నారని ప్రజల నుంచి విశేష స్పందన రావడం జరిగింది.వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు, కులాలకు,మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసి అందిస్తున్నా ఘనత వైకాపా ప్రభుత్వానిదేన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవడం కోసం సిఎం జగన్ అనేక పథకాలు ప్రవేశపెట్టి విద్యకు పెద్దపీట వేయడం జరుగు తుందని కావునమీ పిల్లలను బాగా చదివించాలని కాలనీలోని మహిళాలకు తెలిపారు. గతంలో ఎవరు చేయాని విధంగా నగరానికి దీటుగా కాలనీలలో డ్రైనేజీ కాలువలు,సిసి రోడ్లు పెద్దఎత్తున ఏర్పాటు చేసి కాలనీలను అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందన్నారు. లక్ష్మిదేవి,కళావతి అనే ఇద్దరి వితంతువులకు ఫించన్ మంజూరు కావడంతో వారికి మం జూరు పత్రాలను ఎమ్మెల్యే అందిం చారు.అనంతరం కాలనీలోని అంగన్ వాడి కేంద్రాలను ఆయన తనిఖీ చేసి పిల్లలతో కాసేపు మాట్లాడంతో పిల్లలు రైయిమ్స్ చెప్పడంతో పిల్లలను ఆయన ముద్దాడారు.పిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సరిగా అందించాలని ఆయన అంగన్ వాడి టీచర్స్‌కు తెలియజేశారు. అభివృద్ధి కార్యక్ర మంలోసీనియర్ నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పిటిసిచం ద్రకుమార్, వైఎస్ఎంపిపి బాలాజీ, ఎంపిటిసిలు మహబూబ్‌బీ, వైకాపా నాయకులు ఎంఎస్ఎస్‌సాధిక్, పురుషోత్తం ,మాజీసర్పంచ్‌కుళ్లాయప్ప, వెంకటరామిరెడ్డి, తిరుపతినాయుడు, వెంకటే ష్‌నాయక్, విజయ్,రామకృష్ణ, నవీన్, కొండడ, రమణారెడ్డి, రామచ ంద్రారెడ్డి, ఓబుళపతి, లక్ష్మినారాయణ, సంజీవులు ,పద్మావతి, గొవిందరెడ్డి ,నాగరాజు, వెంకట రాముడు, అధికారులు శ్రీవాసులురెడ్డి, అంజినేయులు, మనోజ్, పంచాయితీకార్యదర్శి నరసింహారెడ్డి, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వార్డుసభ్యులు, వలంటర్లీ,కార్యకర్తలు పాల్గొన్నారు.

వేగవంతంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ పి.బసంత్‌కుమార్

- జగనన్న హౌసింగ్ లే ఔట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెనుకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

.వేగవంతంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణ పరిధిలోని జగనన్న హౌసింగ్ లే ఔట్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కింద జగనన్న హౌసింగ్ లే ఔట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం ఊపందుకోవాలన్నారు. పెనుకొండ పరిధిలో జగనన్న హౌసింగ్ లే ఔట్లలో 1,915 ఇళ్లు మంజూరు కాగా, బిలో బేస్మెంట్ స్థాయిలో 296 ఇళ్లు, బేస్మెంట్ స్థాయిలో 658, ఆర్ఎల్ స్థాయిలో 220, ఆర్సి స్థాయిలో 334 ఇళ్లు నిర్మాణంలో ఉండగా, మరో 400 ఇళ్లు నిర్మాణం పూర్తి కావడం జరిగిందన్నారు. ఇళ్ల నిర్మాణం వేగవంత ంచేయాలని, బిలో బేస్మెంట్ స్థాయిలో ఉన్న వాటిని బేస్మెంట్ స్థాయికి, తీసుకురావాలని, ఆర్సి స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇళ్లు నిర్మాణాల్లో ఎలాంటి అల సత్వం ఉండరాదని, అలస త్వం వహిస్తే సంబంధిత అధి కారులపై చర్యలు తప్పవ న్నారు. లబ్దిదారులకు అవసం మైన అన్ని రకాల మౌలిక సదు పాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ చంద్రశేఖర్, డీఈ శంకర్‌లాల్, ఏఈ శ్రీనాథ్, ఎంపిడిఓ శివశంకరప్ప, తహశీ ల్దారు స్వర్ణలత,

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

మున్సిపల్ కమిష నర్ వంశీ కృష్ణ భార్గవ్, ఇంజినీరి ంగ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ ఫార్మసీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

క్యాన్సర్ దినత్సవాన్ని నిర్వహిస్తున్న బాలాజీ ఫార్మసీ కళాశాల విద్యార్థులు, ప్రతినిధులు

అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రంపేట బైపాస్‌లోగల బాలాజీ ఫార్మసీ కళాశాలలో ఈ శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా.పల్లె వెంకట కృష్ణ కిషోర్, కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.శ్రీధ ర్‌తోపాటు పలువురు వైద్యులు పాల్గొని విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రశాంతి మాట్లాడుతూ.. స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్‌ను ఎలా గుర్తించాలో తెలియజేశారు.

అనంతరం మహిళా వైద్యుల సంఘము వైస్ ప్రెసి డెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డా.ప్రసూన క్యాన్సర్ వ్యాధి పట్ల పూర్వోత్త రాలు, క్యాన్సర్ ఆసుపత్రిల గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా వైద్యుల సంఘంకు అసోషియేట్ చైర్మన్‌గా విధులు నిర్వర్తిస్తున్న డా.హేమ లత మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధి చికిత్సలో మందుల వాడకం గురించి తెలుపుతూ, మందులను సక్రమంగా వాడాలని, లేని యెడల క్యాన్సర్ వ్యాధి తిరగబడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అనంతపురం వైద్యుల సంఘం కార్యదర్శి డా.సుమన క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన ప్రమాద సంకేతాల గురించి అందరు అవగాహన కలిగి ఉండాలని తద్వారా క్యాన్సర్ వ్యాధిని త్వరగా గుర్తించి సరైన చికిత్స తీసుకుని, క్యాన్సర్‌ను విజయవంతంగా ఎదుర్కొనవచ్చని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ మహిళా వైద్యుల సంఘం కోశాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న డా.ప్ర త్యూష క్యాన్సర్ లాంటి వ్యాధిని అడ్డుకోవడానికి మందులు మాత్రమే కాకుం డా జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వ్యాయా మము వంటివి చాలా ఉపయో గకరమని తెలిపారు. కళాశాల చైర్మన్ డా.పల్లె వెంకట క్రిష్ణ కిషోర్ మాట్లాడు తూ.. నేటి సమాజములో క్యాన్సర్ వ్యాధి సాధారణ మైపోయిందని మా రుతున్న జీవన విధానాలే ఇందుకు ముఖ్య కారణమని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో పా ల్గొని సమాజములోని వారికీ ఈ విషయాలు తెలియజెప్పి క్యాన్సర్ వ్యాధిని అరికట్టడంలో పాటుపడాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి విధిగా క్యాన్సర్ గురించిన సమాచారాన్ని తమ తల్లిదండ్రులకే కాకు ండా ఇరుగు పొరుగులతో చర్చించి క్యాన్సర్ గురించి అవగాహన కల్పించాలని ధ్యేయంగా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించామని, కార్యక్రమానికి విచ్చేసిన వైద్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ గురించిన కరపత్రాలను విడుదల చేసి పంపిణీ చేశారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

- రూ.40 లక్షలతో కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

- బూదిలిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

దేవాలయం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమానికి జగనన్న పెద్దపీట వేస్తూ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కల్పించడ మే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తు న్నారని పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని బూదిలి గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదట 40 లక్షల రూపాయలతో శ్రీచెన్నకేశవస్వామి దేవాలయం కమ్యూనిటీ భవన నిర్మాణానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ కార్యక్ర మాన్ని నిర్వహించారు. అదేవిధంగా శ్రీచెన్నకేశస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గడపగడపకు వెళుతూ మూడున్నర ఏళ్లలో ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఇప్పటి వరకు లబ్ది పొందిన వివరాలను లబ్దిదారులకు తెలుపుతూ ఇంకా ఏమైనా సమస్యలు వున్నాయా అంటూ ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బూది లి సర్పంచు ఆంజనేయులు, గోరంట్ల మార్కెట్‌యా ర్డుచైర్మన్ బూదిలి వేణు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సింగిల్ విండో అధ్యక్షులు రఘురామిరెడ్డి ఎమ్మె ల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో సెంట్రల్ బ్యా ంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, ఎంపిటిసి మంజునాథరెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ యార్డువైస్‌చైర్మన్ నూర్ మహమ్మద్, జెడ్‌పి కో ఆప్షన్ డాక్టర్ బాష, పద్మ నాభరెడ్డి, సర్పంచు ప్రభాకర్‌రావు, అశ్వర్థరెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీన రసప్ప, ఎంపిడిఓ రఘునాథగుప్తా, డిప్యూటి తహశీల్దార్ రెడ్డిశేఖర్, ఎపిఎం నారాయణ, బుల్లెట్ బాబు, రాజారెడ్డి, మండల సచివాలయం అధ్యక్షులు రంగారెడ్డి, చిట్టా తులసికుమార్, మిక్చర్ కృష్ణారెడ్డి, నాగభూషణంరెడ్డి, నరసింహారెడ్డి (సమర), సిఐ సుబ్బరాయుడు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లు, టిడ్కో గృహాలు లబ్దిదారులకు అప్పగించాలి

- ఈ నెల 6న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా - దివాళా తీసిన అదాని పేర్ల పై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి

- విశాఖ ఉక్కు భూములను కారుచౌకగా అమ్ముకుంటున్న సీఎం జగన్ - వైఎస్ జగన్ ఆప్తులే వివేకా హత్యలో కీలకం - సీపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో

జగనన్న ఇళ్లు టిడ్కో గృహాలను లబ్దిదారులకు వెంటనే అప్పగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణ స్వామి, మల్లికార్జున, పలువురు నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్న ఇళ్లు టిడ్కో గృహాలను లబ్దిదారులకు అప్పగించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం 80 శాతం పూర్తైన టిడ్కో గృహాలను మిగిలిన 20 శాతం పూర్తి చేసి లబ్దిదారులకు అందించలేక పోయిందని విమర్శించారు. టిడ్కో ఇళ్ల కోసం నాలుగేళ్ల క్రితం 5 వందలు, 12 వేల ఐదు వందలు, 25వేలు, 50 వేలు, లక్షల రూపాయలు చెల్లించిన నిరుపేదలు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల లబోదిబో మంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఇళ్ల నిర్మాణానికి 30 లక్షల మందికి పట్టాలు ఇవ్వడం జరనిగిం దన్నారు. అయితే కొండలు, గుట్టలపై జగనన్న ఇళ్ల స్థలాలు కేటాయించడంతో నివాసాలు ఏర్పాటు చేసుకునేందుకు పేద ప్రజలు ముందుకు రావడం లేదని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షల మందికి పట్టాలిచ్చి కనీసం 50 శాతం కూడా పూర్తి చేయలేక పో యిందని విమర్శించారు. ఫిబ్రవరి 6న జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టబోతున్న ధర్నా కార్యక్రమానికి లబ్దిదారు లందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ఎంఎ ్ డిఓ, తహశీల్దారు కార్యాలయాలు, మున్సిపాలిటీల వద్ద సీపీఐ శ్రేణులు లబ్దిదారులతో కలిసి ఆందోళన కార్యక్ర మా లు చేపట్టాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని హెచ్చరించారు.

మాట్లాడుతున్న సీపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

చిన్నారికి సీఎం జగన్ ద్వారా 2,50000 అందజేయించిన మంత్రి ఉషాశ్రీ చరణ్

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశు సం క్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషాశ్రీ చర ణ్‌కి కుందుర్పి మండల పరిధిలోని ఎనుమల దొడ్డి గ్రామంలో మంజునాథ అనే అతను నా కూతురుకు విన పడదు ఆపరేషన్ చేయించాలని ఆపరే షన్ చేయించలేము మాకు అంత ఆర్థిక స్థోమత లేదు.

మా పాపకు ఆపరేషణ్ చేయించండి అని విన్నవించిన వెంటనే చలించిపోయి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎ స్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి మంత్రి తీసుకెళ్లి ఆ చిన్నారి పాప ఆపరే షన్‌కు అయ్యే ఖర్చు మొత్తం 2,50,000 రూపాయలు వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ద్వారా లోక్ (లెట్టర్ ఆఫ్ క్రెడిట్)ను మంజూరు చేసి శనివా రం కళ్యాణదుర్గం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసిని చిన్నారి పాప తండ్రికి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కి మంత్రి ఉషాశ్రీ చరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎల్ఓసిని అందజేస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

వికలాంగుల సంక్షేమమే సీఎం జగన్ సంకల్పం

ట్రై సైకిల్స్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

వికలాంగుల సంక్షేమమే లక్ష్యం గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాల ను అమలు చేస్తున్నారని అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 24వ డివిజన్‌కు చెంది న దివ్యాంగులకు అర్బన్ ఎ మ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులుమీదుగా ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. దివ్యాంగుల సహకార సంస్థ సహకారంతో దివ్యాంగులు జబివుల్లా, యాకోబ్, నరసింహులు, హనుమంతరెడ్డిలకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ట్రై సైకిళ్లను పంపిణీ చేసి అందించారు. వికలాంగుల కోసం అమలు అవుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌ఓబిరెడ్డి, కార్పోరేటర్లు సంపంగి రామాంజినేయులు, సుమతి, వైసీపీ నాయకులు పోతులయ్య, నాగార్జునరెడ్డి, కుళ్లాయి స్వామి, లక్ష్మన్న, వయోవృద్ధుల సహకార సంస్థ ఏడి అర్జున్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడకండి మీకు అండగా నేనున్నా

- మంత్రి ఉషాశ్రీ చరణ్

ఆసుపత్రిలో పరామర్శిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో

శ్రీశైలంలో మహాశివుడికి ఇరుముడి సమర్పించి స్వామి వారిని దర్శించుకున్న అనంతరం తిరిగి స్వగ్రామానికి శివ స్వాములు బోలేరో ప్రయాణిస్తున్న తరుణంలో శనివారం తెల్లవా రుజామున కళ్యాణదుర్గం మండల పరిధిలోని బోరంపల్లి గ్రామ సమీప ంలో ఆకస్మికంగా వాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో వాహనంలో ప్ర యాణిస్తున్న శివస్వాములు తీవ్ర గాయాలకు గురి కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉ షాశ్రీ చరణ్ కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్న శివ భక్తులకు పరామర్శించి వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకోగా వారు కుందుర్పి మండల పరిధిలోని కరిగానిపల్లి గ్రామానికి చెందిన వారు అని తెలిసింది. ఎటువంటి ఇబ్బంది లేకుండా అందరికీ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు మంత్రి ఆదేశించారు. అలాగే అనం తపురం ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా కొందరు శివ స్వాములు చికిత్స పొందుతున్నారన్న విషయంను తెలుపగా వెంటనే అక్కడి వైద్యులకు ఫోన్ చేసి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను మంత్రి ఆదేశించారు.